నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ఉండవెల్లి, మే 22 : మండలంలోని పుల్లూరు గ్రామంలోని నిరుపేదలకు ఎమ్మెల్యే విజయుడు బుధవారం గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులతో కలిసి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ గామా ఫౌండేషన్ చారిటబుల్‌ట్రస్ట్ ప్రతినిధులు పుల్లూరులో 200 మంది నిరుపేదలను గుర్తించి వారికి ఉచితంగా గోధుమ పిండి, నూనే, చక్కెర, గోధుమరవ్వ, సబ్బులతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సరుకులు మూడునెలల వరకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమం లో గ్రామపెద్దలు గిరిధర్‌రెడ్డి, సీఈవో దుర్గాప్రసాద్, డీసీవో రాజశేఖర్, విజయ్‌కుమా ర్, రామాంజనేయులు, హరిలత, విజయలక్ష్మి, ప్రవీణ్‌కుమార్, వేణు, ప్రశాంత్ పాల్గొన్నారు.

వడ్లబోనస్ ఎగ్గొటేందుకే సన్నాయి నొక్కులు

- బీఆర్ఎస్ మీడియా జిల్లా కన్వీనర్ నందిమల్ల అశోక్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, మే 22: ఎన్నికల్లో రైతుల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ అదే రైతుల వడ్లకు బోనస్ ఎగ్గొటేందుకు సన్నాయి నొక్కులు నొక్కుతుందని బీఆర్ఎస్ మీడియా జిల్లా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఎద్దేవా చేశారు. బుధవారం మాజీ మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజనగరం సింగిల్ విండో చైర్మన్ రఘువర్ధన్‌రెడ్డితో కలిసి మీడియా కన్వీనర్ విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తప్పి నేడు కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అదేవిధంగా రైతు భరోసా కింద రెండు పంటలకు రూ.15వేలు ఇస్తామని చెప్పి కేవలం రూ.5వేలు ఇచ్చి, మరో రూ.2500 ఎగ్గొటారన్నారు. వానాకాలం పంటకు ఇచ్చే రూ.7500 కలిపి జూన్ నాటికి గతంలోని రూ.2500లు కూడా కలిపి రూ.10 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలును కలెక్టర్‌లపై బాధ్యత పెట్టి చేతులు దులిపేసుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో యాసంగిలో 66 లక్షల టన్నుల వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 36 లక్షల టనున్నల ధాన్యాన్ని కొనుగోలు చేసి విఫలమైందన్నారు. వెంటనే పూర్తి స్థాయిలో రైతులతో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అకాల వర్షాలకు తడిసి ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి బోనస్ అందించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు జోహెబ్, రాము, సునీల్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులను నాణ్యతగా కుట్టాలి

మహిళా సంఘాలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

కొత్తకోట, మే 22: పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను నాణ్యతగా కుట్టాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం పట్టణంలోని మహిళ శక్తి కుట్టు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలో 14 మండలాల్లో కుట్టు కేంద్రాలను ప్రారంభించి పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా విద్యార్థులకు అందిస్తామన్నారు. మండలంలోని పాలెం, సంకిరెడ్డిపల్లి, కొత్తకోటలో కుట్టు కేంద్రాలను ప్రారంభించి సుమారుగా 8,500 మంది విద్యార్థులకు దుస్తులను కుట్టిస్తామన్నారు. మహిళా సంఘాలకు కుట్టుద్వారా ఉపాధి అవకాశంతోపాటు జీవనోపాధి అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీ వో భీమయ్య, బీపీఎం అరుణ, కేంద్ర ఇన్‌చార్జి రాధ, ప్రసన్న, కార్యదర్శి రాధ, కోశాధికారి కవిత, సంగీతమ్మ, బాలనాగమ్మ, శాంతమ్మ, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి

వనపర్తి టౌన్, మే 22: ఈనెల 24న మాజీ ఎమ్మెల్యే , దివంగత జయరాములు వర్ధంతి నిర్వహిస్తున్నట్లు ఐక్య వేదిక నాయకులు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అఖిలపక్ష ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ వనపర్తి మాజీ ఎమ్మె ల్యే దివంగత జయరాములు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహాన్ని ఏ ర్పాటు చేసి ఆయన పేరుతో ఉన్న పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌ను పునరుద్ధరించాలన్నారు. 24న ఉదయం 10:30 గంటలకు ఎంవైఎస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సభ కు ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రభంజనంయాదవ్, సిరియారావు, ఎల్‌హెచ్‌పీ రాష్ట్ర నాయకు లు డాక్టర్ రాజ్‌కుమార్ హాజరై ప్రసంగించనున్నారని చెప్పారు. ఈ వర్ధంతి సభకు వనపర్తి మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాల నేతలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అఖిలపక్ష నాయకులు సతీశ్ యాదవ్, సీపీఐ పట్ట ణ కార్యదర్శి రమేశ్, గోపాలకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్

డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్సై హరి ప్రసాద్

గోపాల్‌పేట, మే 22: మండల కేంద్రంలోని ఏదుట్ల రోడ్డులో బుధవారం సాయంత్రం స్థానిక పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ.. వాహన దారులు వాహనాలకు సంబంధించిన పేపర్లు, డ్రై వింగ్ లైసె న్స్ తమవెంట పెంట్టుకోవాలని, హెల్మెట్ లేకుండా, మద్యంతాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. తనిఖీల్లో రెండుకేసులు నమోదయ్యాయన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-AII

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చూడాలి

- పాఠశాలల ప్రారంభం నాటికి వసతులు కల్పించాలి
- అధికారులను ఆదేశించిన జెడ్పీచైర్‌పర్సన్ సరిత

మాట్లాడుతున్న సరిత, పాల్గొన్న అధికారులు

గద్వాల, మే 22: జిల్లాలో ప్రజలకు తాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చూడాలని, పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలని జెడ్పీచైర్‌పర్సన్ సరిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జెడ్పీచైర్‌పర్సన్ అధ్యక్షతన జిల్లా ప్రజాపరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఎజెండాలో చేర్చిన అంశాలపై చర్చించారు.శాఖలవారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు,ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి మాట్లాడారు. తమ మండలంలో తాగునీటి సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని గట్టు ఎంపీపీ విజయ్ కుమార్, అయిజ ఎంపీపీ ప్రహ్లాద్‌రెడ్డి, కేటీదొడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్, ఇటిక్యాల జెడ్పీటీసీ హనుమంతురెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. అందుకు స్పందించిన అధికారులు తాగునీటి సమస్య కోసం ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరైన వెంటనే తాగునీటి సమస్య తీరుస్తామని చెప్పారు. అందుకు బదులుగా అయిజ ఎంపీపీ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల పదవులు ముగిసి తిరిగి ఎన్నికయ్యారని త్వరలో జెడ్పీ చైర్మన్ పదవీ కాలం ముగుస్తుందని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు మారినా సమస్య మాత్రం తీరడం లేదని అహనం వ్యక్తం చేశారు. అయితే త్వరలో ఆయా మండలాల్లో నీటి సమస్య తీరుస్తామని జెడ్పీచైర్‌పర్సన్ చెప్పారు. సదరం క్యాంపు స్లాట్ బుకింగ్‌లో ఇబ్బందులు ఉండడంతో దివ్యాంగులు దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని దీనికితోడు గత రెండు నెలలుగా సదరం క్యాంపులు నిర్వహించక పోవడం వల్ల రెన్యువల్ చేసుకునే వారు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీపీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని డీఆర్‌డీవో నర్సింగరావు చెప్పారు. వ్యవసాయశాఖపై సమీక్ష నిర్వహిస్తుండగా నకిలీ విత్తనాల విషయంలో అమాయక రైతులను జైలుకు పంపుతున్నారని కేటీదొడ్డి జెడ్పీటీసీ వ్యవసాయశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 100మంది సీడ్ ఆర్గనైజర్లు ఉన్నారని ప్రతి ఆర్గనైజర్ దగ్గర, వారిమిల్లుల్లో సంచుల కొద్ది నాసిరకం విత్తనాలు ఉన్నా వ్యవసాయశాఖ అధికారులు అక్కడ కన్నెత్తి చూడరని అవసరం ఉండి వాహనాలపై విత్తనాలు తీసుకెళ్తున్న రైతులపై కేసులు నమోదు చేస్తున్నారని, దీనిపై వ్యవసాయశాఖ అధికారులు ఆలోచించాలన్నారు. మిల్లులపై దాడులు చేస్తే ఎవరు దొంగలో తెలుస్తుందన్నారు. విద్యాశాఖపై సమీక్ష నిర్వహిస్తుండగా జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖ అధికారి సభ్యులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానం చెప్పడంతో సభ్యులు అసహానానికి గురయ్యారు. 10వ తరగతి ఫలితాల్లో జిల్లా నుంచి రెండో చివరి స్థానానికి పడిపోయిందని అలా ఎందుకు జరిగిందని జెడ్పీచైర్‌పర్సన్ డీఈవోను ప్రశ్నించంగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో ఇకనుండైనా విద్యాశాఖలో మార్పులు రావాలన్నారు. టీచర్లు సమయపాలన పాటించకపోవడంతోపాటు పాఠశాలకు వెళ్లిన విద్యార్థులకు సరైన బోధన చేయక పోవడంతో 10వ తరగతి ఫలితాల్లో చివర్లో ఉన్నామని తీరు మార్చుకోక పోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యశాఖ గురించి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానల్లో పనిచేసే వైద్యులు సమయానికి విధులకు రావాలని, రోగులకు అవసరమైన టెస్ట్‌లు బయటకు రాయకుండా అందుబాటులో ఉన్న ల్యాబ్‌లోనే చేయాలని జెడ్పీచైర్మన్ సూచించారు. జిల్లాలో 12 మండలాలు ఉండగా కేవలం ఇద్దరు ఎంపీపీలు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. దీనికి తోడు జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఉన్నా ఎవరూ సమావేశానికి రాలేదు. సమావేశానికి వారు రానప్పుడు సమావేశాలు ఎందుకని ప్రజలు మండిపడుతున్నారు.

సమావేశంలో జెడ్పీవైస్ చైర్‌పర్సన్ సరోజమ్మ, జెడ్పీ సీఈవో కాంతమ్మ, ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

దళితుల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి
- నివాళులర్పించిన కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

భాగ్యరెడ్డి వర్మ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, అధికారులు

వనపర్తి, మే 22: దళిత, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం అనేక విద్యాలయాలను ప్రారంభించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మనని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారంగా నిర్వహించిన భాగ్యరెడ్డివర్మ జయంత్యుత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగశ్ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వే సి నివాళుర్పించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మాదారి భాగ్యయ్య దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, విద్యతోనే దళితుల ఆత్మగౌరం, అభివృద్ధి సాధించగలరనే నమ్మకంతో హైదరాబాద్‌లోని దళితుల కోసం 30 పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. సమాజంలో జోగినీ, దేవదాసి, వెట్టిచాకిరీల వ్యవస్థలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో మార్పు కోసం కృషి చేశారన్నారు. అప్పట్లో ఆంధ్ర సభ నిర్వహించి దళితులు, అణగారిన వర్గాల ప్ర జలను చైతన్య పరిచేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం కూడా భాగ్యరెడ్డి వర్మ సూచించిన బా టలో పయనించేదుకు జిల్లాలో అర్హులైన ప్రతిఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అం దించేందకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపా రు. కార్యక్రమంలో గాయకుడు రాజారాం ప్రకాశ్ భాగ్యరెడ్డి వర్మ జీవిత కథను పాట రూపంలో పాడి వినిపించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి నుషిత, జిల్లా అధికారులు, నాగరాజు, గిరిజాచారి, వెంకటస్వామి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

భాగ్యరెడ్డి వర్మకు నివాళులర్పిస్తున్న ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు

టీజేఏసీ ఆధ్వర్యంలో..

వనపర్తి టౌన్, మే 22: మాదారి భాగ్యరెడ్డి వర్మ జయంతిని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత ఉద్యమానికి దారి చూపిన మార్గదర్శి భాగ్యరెడ్డి వర్మ అని, రచయితగా, పాత్రికేయుడిగా, సంఘ సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారని అన్నారు. కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు రాజారాంప్రకాశ్, నాయకంటి నర్సింహాశర్మ, గిరిరాజాచారి, నాగరాజు, బండలయ్య, వెంకటస్వామి, సతీశ్‌యాదవ్, బాలేమియా, మాధవచారి, సత్యంచారి, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

గొర్లఖాన్‌దొడ్డిలో తోపులాట

- స్థలం కోసం రెండు సామాజిక వర్గాల పట్టు
- కనకదాసు విగ్రహాన్ని తొసిన ఓ సామాజిక వర్గం
- ఆరుగురి బైండోవర్

గట్టు, మే 22: స్థలంకోసం రెండు సామాజిక వర్గాల మధ్య మండలంలోని గొర్లఖాన్‌దొడ్డిలో బుధవారం తోపులాట జరిగింది. చాలాకాలంగా గ్రామంలో ఓ స్థలంపై ఆ రెండు సామాజికవర్గాల మధ్య వివాదం కొనసాగుతున్నది. అయితే ఆ స్థలంలో ఓ సామాజిక వర్గం కనకదాసు విగ్రహాన్ని పెట్టింది. అయితే మరో సామాజిక వర్గంలోని కొందరు వచ్చి కనకదాసు విగ్రహాన్ని ఆ స్థలంలో పెట్టొద్దంటూ తోసివేశారు. ఈ ఘటనలో రెండు సామాజిక వ ర్గాల మధ్య తోపులాట జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని రెండు సామాజిక వర్గాల్లోని ఆరుగురిని తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయితే ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై రామకృష్ణ చెప్పారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన

పాన్‌గల్, మే 22: మండలంలోని మాధవరావుపల్లిలో క్షయవ్యాధి నివారణపై కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండువారాలకు మించి దగ్గు, రాత్రి వేళల్లో జ్వరం, స్వల్ప కాలంలో బరువు తగ్గడం, రాత్రివేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్నవారు వైద్యపరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాంచందర్, సతీశ్, మదన్‌గోపాల్, సుమిత్ర పాల్గొన్నారు.

దోస్త్ అడ్మిషన్ బ్రోచర్ ఆవిష్కరణ

గద్వాలటౌన్, మే 22: డిగ్రీలో ప్రవేశానికి నిర్వహిస్తున్న దోస్త్ అడ్మిషన్స్ బ్రోచర్‌ను బుధవారం ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌బాషా కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీలో అనేక కొత్త కోర్సులను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. బైపీసీ చదివిన విద్యార్థులకు అప్లైడ్ న్యూట్రీషన్, బయోటెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగించుకోవాలని కోరారు. దోస్త్‌పై ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని సూచించారు. నూతన కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. అధ్యాపకులు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి కోర్సుల వివరాలు, ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ శ్రీపతినాయుడు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సవారమ్మ, మారెమ్మ జాతర

కేటీదొడ్డి, మే 22: మండలంలోని మైలగడ్డలో సవారమ్మ, మారెమ్మ గ్రామ దేవతల జాతరను బుధవారం గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైలగడ్డతోపాటు తండాలు, కర్నాటకలోని పలు గ్రామాల ప్రజలు సవారమ్మ, మారెమ్మ దేవతలకు పొట్టేలు బలిచ్చి, దాసంగాలు సమర్పించుకున్నారు. ప్రతి రెండేండ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారుతీర్చుకున్నారు.

పాలిసెట్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షల కన్వీనర్ చంద్రశేఖర్

పాలిసెట్ నిర్వహణపై సూచనలిస్తున్న పరీక్షల కన్వీనర్ చంద్రశేఖర్

వనపర్తి టౌన్, మే 22: జిల్లావ్యాప్తంగా ఈ నెల 24న నిర్వహించనున్న పాలిసెట్‌ను పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షల కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల కామన్ హాల్‌లో ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, పరిశీలకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 10 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 2394 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో 5కేంద్రాలు, పెబ్బేర్‌లో 2, కొత్తకోటలో 2, పాన్‌గల్‌లో1 చొప్పున మొత్తం 10కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇద్దరు పరిశీలకులుగా, ఒకరు రాష్ట్ర పరిశీలకులుగా, ముగ్గురు రూట్ అధికారులుగా విధులు నిర్వహించనున్నారన్నారు.

నిమిషం నిబంధన..

ఈ నెల 24న ఉదయం 11గంటల నుంచి 1:30గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని పరీక్ష హాల్‌కు గంట ముందే విద్యార్థులను అనుమతిస్తామని , ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష హాల్‌లోకి అనుమతి ఉండదని ఆయన చెప్పారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్‌తో పాటు ఒక హెచ్‌బీ పెన్సిపల్, బాల్ పాయింట్ పెన్ను, ఎరైజర్, షార్ప్‌నర్ తీసుకొని పరీక్ష హాల్‌లోకి రావాల్సి ఉంటుందన్నారు. సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రికల్ వాచ్‌లు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని , విద్యార్థులు ఒకరోజు ముందు వచ్చి చూసి వెళ్లడం మంచిదని ఆయన సూచించారు. సమావేశంలో సీఎస్‌లు, పరిశీలకులు, ఇతర ఉన్నతాధికారులు తదితరులు ఉన్నారు.

దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెరగాలి

పెబ్బేరులో సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ప్రోగ్రాం అధికారి

- జిల్లా ప్రోగ్రాం అధికారి రామచందర్‌రావు

పెబ్బేరు, మే 22: ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెరగాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి రామచందర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, సిబ్బంది పనితీరు, హాజరు పట్టిక, వ్యాధి నిరోదక టీకాల రిజిస్టరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంసీహెచ్ కిట్లు, ఎన్‌సీడీ కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో నమోదు చేయాలని సూచించారు. దవాఖానకు వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, పథకాలన్నీ వారికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ వినీల, సిబ్బంది సత్యమ్మ, స్వరూపరాణి, రాజశేఖర్ పాల్గొన్నారు.

టార్గెట్స్ పూర్తి చేయాలి

వీపనగండ్ల, మే 22: వైద్యశాఖ ఆదేశాల మేరకు నిర్ణీత సమయంలో టార్గెట్స్ పూర్తి చేసుకునేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ వంశీకృష్ణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆయన సందర్శించారు. ఓపీ పేషంట్స్‌ను చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. రోగనిరోదక టీకాల టార్గెట్స్‌పై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అలసత్వం చేయరాదని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

అమరచింత, మే 22: జీనుగ విత్తనాలను రైతు ఆగ్రో సేవా సంస్థలో సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ సహాయ అధికారి రాజేశ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం రైతు ఆగ్రో సేవా సంస్థ కేంద్రంలో రైతులకు సబ్సిడీపై జీనుగ విత్తనాలను అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏఈవో మాట్లాడుతూ.. వర్షకాలం ప్రారంభం కావడంతో రైతులు తమ వ్యవసాయ భూముల్లో జీనుగ విత్తనాలను చల్లడంతో పచ్చిరొట్ట ఎరువు ఏపుగా పెరుగుతందని, దానివల్ల భూమిలో సారవంతం పెరుతుందన్నారు. రెండు ఎకరాలకు 30 కిలోల బస్తాను అందజేయనున్నట్లు తెలిపారు. పాసుపుస్తకాల జిరాక్స్‌లను అందజేసి విత్తనాలను పొందలాన్నారు.

రాజేశ్వరికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ రితిరాజ్

పోలీసు కుటుంబాల భరోసాకు కృషి

- జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, మే 22: పోలీసు కుటుంబాలకు భవిష్యత్ భరోసాగా, అండగ నిలబడడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్ అన్నారు. ఇటిక్యాల పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ జనవరిలో మృతిచెందాడు. అందుకు సంబంధించి ఇన్సిడెంటల్ చార్జెస్ కింద శాఖ నుంచి మంజూరైన పదివేల రూపాయల చెక్‌ను భార్య రాజేశ్వరికి బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. అనంతరం కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువులు, ఆర్థిక అవసరాలు, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. కష్టం వస్తే కచ్చితంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏవో సతీశ్, సూపరింటెండెంట్ నాగేందర్ పాల్గొన్నారు.

బీచుపల్లిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

పూజలు చేస్తున్న అర్చకులు

ఇటిక్యాల, మే 22 : నడిగడ్డ ఇలవేల్పు బీచుపల్లి అంజన్న బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఆలయ అర్చకులు_మారుతాచారి, సందీపాచారి, వాల్మీకీ పూజారులు స్వామివారికి పంచామృత అభిషేకం, ఉపనయనము, ప్రభోత్సవం(చిన్న తేరు) కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి పెద్దతేరు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కా ర్యనిర్వహణ అధికారి రామన్‌గౌడ్ తెలిపారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చేపట్టామన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

గద్వాల అర్బన్, మే 22: పాతపాలెం 33కేవీ పీడర్‌పైన ఉన్న చెట్ల కొమ్మలు, విద్యుత్ వైర్ల మరమ్మతులు పనుల చేపడుతన్నందున ధరూరు మండల పరిధిలోని ద్యాగదొడ్డి, ఉప్పేరు సబ్‌స్టేషన్లలో ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఏడీఈ రమేశ్‌బాబు తెలిపారు. కావున అందరు సహకరించాలని తెలిపారు.

ఎమ్మార్సీకి చేరిన ఏకరూప దుస్తులు

మల్దకల్, మే 22: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనానికి బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేసే యూనిఫాంలు చేరుకున్నాయి. వీటిని జిల్లా అధికారి డీపీఎం విలాస్‌రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలో 40 ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ ఉందన్నారు. పాఠశాలల్లో మొత్తం విద్యార్థులు 5,541 మంది బాలుర, బాలికలు చదువుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నరహరి పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవర ఉత్సవాలు

ధరూరు, మే 22: పారుచర్ల అమ్మవార్ల గ్రామ దేవర ఉత్సవాలను గ్రామస్తులు బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని పారుచర్లలో సవారమ్మ అమ్మవార్లుగా ప్రసిద్ధి చెందిన ఈ దేవర ఉత్సవాలు, ప్రతి గ్రామంలోని సవారమ్మ ఆలయాల వద్ద ప్రత్యేక ఊరేగింపులు బలిదానాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రదానంగా పారుచర్లలో అయితే ఇంటింటికి యాట సమర్పించుకుని, దాసంగాలు పెట్టి మొక్కులు చెల్లించుకొన్నారు. పసుపు, కుంకుమలతో వీధులను శోభయామనంగ మార్చారు. కార్యక్రమంలో భక్తులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

గట్టు, మే 22: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి సంగీత లక్ష్మి సూచించారు. మండలంలోని గట్టు, మాచర్లలోని ఫర్టిలైజర్, విత్తన విక్రయ దుకాణాలను ఆమె బుధవారం తనిఖీ చేశారు. విత్తనాలు విక్రయించిన తరువాత రైతులకు విధిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా లూజు విత్తనాలను విక్రయించొద్దన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో హనుమంతు రెడ్డి, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

వనపర్తి, మే 22: మండలంలోని జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి కురుమయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. 60 శాతం సబ్సిడీ ద్వారా జీలుగ, అనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని 30 కిలోల బస్తా ధర రూ.2790కాగా సబ్సిడీకింద రూ.1674పోగా రైతు రూ.1,116లు చెల్లించాలన్నారు. అలాగే అనుము విత్తనాల కోసం 40 కిలోల బస్తా పూర్తి ధర రూ.3620 కాగా సబ్సిడీ కింద రూ.2172 పోనూ రూ.1448. 80 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

పంపిణీకి సిద్ధం

వడ్డేపల్లి, మే 22 : మండలంలోని రైతులకు వానాకాలం 2024-25 గానూ 133 సంచుల జీలుగ విత్తనాలు 60 శాతం సబ్సిడీతో అందుబాటులో వున్నాయని వ్యవసాయాధికారి రాధ బుధవారం ప్రకటనలో తెలిపారు. అవసరమైన రైతులు తమపొలం పాసుపుస్తకం, ఆధార్‌కార్డు తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

జీలుగ విత్తనాలను వినియోగించుకోవాలి

వీపనగండ్ల, మే 22: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 60శాతం సబ్సిడీపై 30 కేజీల బస్తా రూ.1,116 చెల్లించి పచ్చి రొట్ట జీలుగ విత్తనాలను తీసుకెళ్లాలని మండల వ్యవసాయాధికారి ఢాకేశ్వర్ గౌడ్ తెలిపారు. అవసరమైన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పట్టదారు పాస్ పుస్తకం, ఆధారు కార్డు జిరాక్స్‌ను అందజేసి జీలుగ విత్తనాలను పొందాలని సూచించారు.

ఘనంగా తుల్జాభవానీ ఉత్సవాలు

పాన్‌గల్, మే 22: మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో గిరిజనులు తుల్జాభవానీ ఉత్సవాలు ఘనంగా జరుపుకొన్నారు. తండాలో ఇంటిళ్లిపాది గిరిజనులు తుల్జాభవానీ దేవతకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనులను చల్లంగా చూడాలని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగానాయక్, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ నాయక్, శివనాయక్, చంద్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మేదర సంఘం రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జిగా శ్రీనివాసులు

కొత్తకోట, మే 22: మేదర మహేంద్ర సంఘం రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మండలంలోని రాయినిపేటకు చెందిన శ్రీనివాసులును నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నియామకపత్రం అందజేశారు. అలాగే అధ్యక్షుడిగా తుమ్మల శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యక్షుడిగా ప్యారసాని హనుమంతు, కోశాధికారిగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా గంగాధర్‌ను నియమించారు.